## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189



TELTEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | ఆదివారం 9 జూన్ 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## గాజాలో 8 నెలలుగా ఇజ్రాయిల్ నరమేధం



గాజా **మన వార్త** : గాజాపై ఇజ్రాయిల్ అమానవీయ దాడులు మొదలై 8 నెలలు గడిచాయి. అమెరికా అండదండలతో నెతన్యాహు సాగిస్తున్న యుద్ధోన్మాద సైనిక దాడులకు వేలాది మంది సామాన్యులు ప్రాణాలు కోల్పయారు. శుక్రవారానికి గడిచిన 24 గంటల్లో మరో 77 మంది పాలస్తీనియన్లు మరణించారు. 221 మంది గాయపడ్డారు. ఇప్పటి వరకు మృతుల సంఖ్య 36,731కి చేరింది. 83,530కి పైగా పౌరులు గాయపడ్డారు. ఈ నరమేధంలో చిన్నారులు, మహిళలు కూడా పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు.2010లో గాజా సంక్షోభంపై పుస్తకం రాస్తూ ప్రముఖ రచయిత, ప్రొఫెసర్ నోమ్‌చోమ్‌స్కీ రాసిన కొటేషన్ ఈనాటికీ సరిగ్గా సందర్భానికి అతికినట్లు సరిపోతుంది. ”రాజకీయ ప్రయోజనాల కోసం పాలస్తీనియన్లకు అంతులేని నొప్పి, బాధ కలిగించడమనేది రాజ్యహింస, భయోత్పాతానికి మరో సుదీర్ఘ సిద్ధాంతం-వాస్తవానికి దాని మార్గదర్శక సూత్రం కూడా.” అన్నది ఆ కొటేషన్. గత ఎనిమిది మాసాలుగా అంతులేని రీతిలో సాగుతున్న ఈ దాడులు పెను మానవ విషాదాన్ని, విధ్వంసాన్ని నమోదు చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ కూడా ప్రజానీకం ఇలాంటి దాడులను చూడలేదు. ఈ భూమండలంపైనే అత్యంత జనసాంద్రత కలిగిన గాజాలో విధ్వంసం సాగిన తీరు ఊహకు అందని రీతిలో వుంది. ఆ క్రూరత్వాన్ని, వారి కక్ష సాధింపును చూస్తుంటే మనస్సు చలించిపోతోంది. శిధిలాలు, రాళ్లు రప్పలతో మట్టిదిబ్బల కుప్పగా గాజా మారింది. ఇళ్లు, పాఠశాలలు, ఆస్పత్రులు, దుకాణాలు, బజార్లు మసీదులు, గ్రంథాలయాలు, ఇలా ప్రజా జీవనానికి పనికివచ్చేవి ఏవి వుంటాయో అవన్నీ కూడా నేలమట్టమైపోయాయి. అసలు పాలస్తీనా ప్రజలకు, ఇజ్రాయిల్ ప్రజలకు మధ్య తలెత్తిన ఈ ఘర్షణను పరిష్కరించాలని ఎవరైనా అనుకుంటే ముందు వారు సమస్య మూలాల్లోకి వెళ్ళాల్సి వుంటుంది. అలాగే ఈ ఘర్షణల చరిత్ర ఒకసారి తవ్వి తీస్తే కారణాలు కూడా కనబడతాయి.

## మీడియా ప్రపంచంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన రామోజీరావు

- **తుది శ్వాస విడిచిన రామోజీరావు**
- **చిన్న వ్యక్తిగా మొదలై పెద్ద శక్తిగా రామోజీరావు**
- **1974 ఆగస్ట్ 10న విశాఖ వేదికగా ఈనాడు ప్రారంభం**
- **రామోజీరావు మృతిపై సంతాపం తెలిపిన దేశంలోని ప్రముఖులు**



హైదరాబాద్ **మన వార్త** : ఇవాళ తెల్లవారుజామున రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు కన్నుమూశారు. 1936 నవంబర్ 16న కృష్ణాజిల్లా పెదపారుపూడిలో రామోజీరావు జన్మించారు. గుడివాడలోనే డిగ్రీ వరకు విద్యాభ్యాసం సాగించారు. ఆ తర్వాత.. 1974 ఆగస్ట్ 10న విశాఖ వేదికగా ఈనాడు ప్రారంభించారు. పత్రికా సంపాదకులు, ప్రచురణకర్త.. సినీ నిర్మాత, వ్యాపారవేత్తగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. 2016లో రామోజీరావుకు పద్మవిభూషణ్ అవార్డు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం.. రామోజీరావు మృతిపై దేశంలోని ప్రముఖులంతా సంతాపం తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్‌తో పాటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, తెలంగాణ మంత్రులు, కేసీఆర్, కేటీఆర్, హరీష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజినీకాంత్, జూనియర్ ఎన్టీఆర్ సహా టాలివుడ్ ప్రముఖులంతా సంతాపం తెలుపుతూ ట్వీట్స్ చేశారు.

## కేసీఆర్, జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు



**- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఘాటు వ్యాఖ్యలు**

తిరుమల **మన వార్త** : తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలపై చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్, జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. అహంకారంతో విర్రవీగితే ప్రజలు ఇలాగే సమాధానం చెప్తారని ఘాటుగా స్పందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.. తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో మోడీకి సైతం ఆదరణ తగ్గిందని, దానికి ఎన్డీయే కూటమి గెలుపొందని సీట్లే నిదర్శనమన్నారు ఎమ్మెల్యే వివేక్. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఈడీ, సీబీఐలతో అభ్యర్థులను బెదిరించి గెలవాలని చూసిందని ఆరోపించారు. కానీ ప్రజలంతా గమనిస్తున్నారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజారిటీ వచ్చిందన్నారు. పెద్దపల్లి ఎంపీగా వంశీకృష్ణ మంచి మెజారిటీతో గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అహంకార నేతలకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.

## నేడు ప్రధానిగా మూడు ప్రమాణ స్వీకారం..

# భారీగా భద్రత ఏర్పాట్లు..





**మన వార్త** భారత ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.నేడు ఢిల్లీలో జరగనున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్ల జరుగుతున్నాయి.ఐదు కంపెనీల పారామిలిటరీ బలగాలు, ఎన్ఎస్జీ కమాండోలు, డ్రోన్లు, స్నిపర్లతో బహుళ స్థాయి భద్రతను ఏర్పాటు చేశారు. ఇక మూడోసారి దేశ ప్రధానిగా మోడీ రాష్ట్రపతి భవన్‌లో నేడు రాత్రి 7.15 గంటలకు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఇక, ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఈ కార్యక్రమానికి సార్క్ (సౌత్ ఏషియన్ ఆర్గనైజేషన్ ఫర్ రీజినల్ కో-ఆపరేషన్) దేశాల అతిథులను ఆహ్వానించారు. అలాగే, ప్రమాణ స్వీకారోత్సవానికి వచ్చే అతిథులు హోటల్‌కు వెళ్లే మార్గం పూర్తిగా సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఇదే కాకుండా పొరుగు దేశాలైన భూటాన్, మాల్దీవులు, శ్రీలంక, నేపాల్, మారిషస్, సీషెల్స్ దేశాల నేతలు మోడీ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. కాగా, ఈ అతిథులందరి భద్రత కోసం తాజ్, లీలా, ఐటీసీ మౌర్య, క్లారిడ్జ్ లాంటి లగ్జరీ హోటళ్లను ఇప్పటికే భద్రత అధికారులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఢిల్లీలో జరగనున్న ఈ ప్రమాణ స్వీకారోత్సవ భద్రతకు సంబంధించి పారామిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీసులతో పాటు NSG, SWAT కమాండోలు రాష్ట్రపతి భవన్‌తో పాటు పలు కీలక ప్రదేశాల చుట్టూ భారీగా మోహరించారు. నేషనల్ డెమోక్రటిక్ ( ఎన్డీయే) అలయన్స్ పార్లమెంటరీ పార్టీ తన నాయకుడిగా ఎన్నుకున్న తర్వాత జూన్ 7వ తేదీన రాష్ట్రపతి ముర్ము నరేంద్ర మోడీని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అధికారికంగా కోరారు.

## పొన్నం ప్రభాకర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి



**- లారీ యజమానుల నుండి రోజుకు రూ. 50 లక్షలు తీసుకున్నాడు**
**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హుజురాబాద్ **మన వార్త** : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ లారీ యజమానుల నుండి రోజుకు రూ. 50 లక్షల చొప్పున ఇప్పటికి రూ. 100 కోట్లు తీసుకున్నాడు. వే బిల్లులు లేకుండా అధిక లోడుతో బూడిద లారీలు వెళ్తున్నాయని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. రామగుండం ఎన్టీపీసీ నుండి హుజురాబాద్ మీదుగా ఖమ్మంకు ఎలాంటి వే బిల్లులు లేకుండా అధిక లోడుతో రోజుకు 300 బూడిద లారీలు వెళ్తున్నాయి. దీనికోసం రోజుకు రూ. 50 లక్షలు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వెళ్తున్నాయి. ఇలా ఇప్పటికే రూ. 100 కోట్లు వెళ్లాయి. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.

## చేప మందు కోసం పోటెత్తిన ప్రజలు



హైదరాబాద్ **మన వార్త** : నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం అయ్యింది. చేప మందు కోసం తెలుగు రాష్ట్రాలు సహా బిహార్, యూపీ, చత్తీస్‌గఢ్, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల నుంచి ప్రజలు భారీగా తరలివస్తున్నారు. వేలాదిమందితో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కిక్కిరిసిపోయింది. జూన్ 9 ఉదయం 11గంటల వరకు పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు.బత్తిని సోదరులు అందించే చేప ప్రసాదం రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. అది తీసుకుంటే ఆస్తమా, ఉబ్బసం, శ్వాస సమస్యలు తొలగి పోతాయంటూ కొందరు విశ్వసిస్తారు. దీంతో ప్రతి సంవత్సరం రెండ్రోజులపాటు బత్తిని సోదరులు చేప మందు పంపిణీ చేస్తుంటారు. మృగశిర కార్తె తర్వాత మాత్రమే వారు చేప మందు ఇవ్వడం ప్రత్యేకం.బత్తిని సోదరుల ఇంట్లో ఉన్న బావి నీటిలో ఔషధ గుణాలు ఉంటాయని కొంతమంది విశ్వసిస్తారు. ఆ నీటితో ప్రసాదం తయారు చేయడంతో శ్వాస సంబంధిత బాధితులు ఎగబడుతున్నారు. మందును చేప పిల్లల నోట్లో కుక్కి.. దాన్ని బాధితుల గొంతులో వేస్తారు. దీంతో వారికి శ్వాస సంబంధిత వ్యాధులు తగ్గుతాయని బత్తిని సోదరులు చెప్తుంటారు. కానీ ఈ మందుకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఎగ్జిట్ పోల్ కు అందని తీర్పు



మన వార్త ప్రజల కోసం, ప్రజల వలన, ప్రజల చేత ఏర్పాటైన ప్రభుత్వాలు ప్రజల శ్రేయస్సు కోరి పని చేయాలి. ఒకసారి ఎన్నికైన తర్వాత అయిదేళ్ల వరకూ తమను ఎవరూ ఏమీ చేయలేరని ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక నియంత లాగా వ్యవహరిస్తున్నారు. దీంతో పనులు చేసుకునే సామాన్య ప్రజానీకం ఇబ్బందికి గురవుతున్నారు. స్వాతంత్ర్యం రాక పూర్వం మన దేశ ప్రజలకు అధికారం గురించి తెలియదు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా ఎన్నో పోరాటాల ద్వారా వచ్చిన స్వాతంత్ర్యం అనంతరం, ఒక్కసారిగా వచ్చిన అధికారాలతో ఎక్కువ మంది అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. నేరుగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వారు తప్ప మిగతా పరిపాలకులు పాలనలో గొప్ప మార్పులు తీసుకురాలేక పోయారు. వలస పాలకుల ప్రభావం, మన నిరక్షరాస్యత తోడుగా పేదరికంతో ప్రజలు ఇతరుల మభ్యపెట్టే మాటలతో, పలుకుబడితో వచ్చిన వారి మాటలను విని ఓటు వేసేవారు. మోసపోయే వారు. అభివృద్ధికి నోచుకోక మనం చాలా కాలం వృధా చేసుకున్నాం. ప్రజలు సైలెంట్‌గా ఎగ్జిట్ పోల్స్‌కు అందని విధంగా తీర్పును ఇస్తున్నారు.పోటీలో ఉన్న అభ్యర్థులు మనకు ఇష్టం లేకుంటే మన భారత ఎన్నికల సంఘం ‘నోటా’ కు ఓటు వేసే సదుపాయం 2013 సంవత్సరంలో కల్పించిందని తెలిసిన విషయమే. అయితే భారత ఎన్నికల సంఘం ‘నోటా’కు ఎక్కువ ఓట్లు పోల్ అయినప్పటికీ తర్వాత శ్రేణిలో ఉన్న ఎక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థిని గెలిచినట్లుగా ప్రకటిస్తున్నారు. అంటే పోలైన 100 ఓట్లలో ‘నోటా’కు 90 ఓట్లు పోలైనా, పోటీలో ఉన్న మిగతా అభ్యర్థులలో ఎక్కువ వచ్చిన వారిని గెలిసినట్లుగా ప్రకటిస్తారు. దీంతో ఓటర్ల ఉత్సుకత, ఉద్దేశం పూర్తవ్వడం లేదు. దీంతో ఎన్నికలకు దూరమయ్యే ప్రమాదం లేకపోలేదు. పార్టీలన్నీ కూడా నేరచరితులను, సేవాభావం లేని వారిని అభ్యర్థులుగా ప్రకటించడంతో ఓటర్ల నిర్లిప్తతతో ముఖ్యంగా నగరాలలో పోలింగ్ శాతం నమోదుకావడం లేదు.

## రామోజీరావు చిత్ర పటానికి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు..



**వేములవాడ, జూన్ 08 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ఈనాడు గ్రూప్స్ సంస్థల చైర్మన్ రామోజీ రావు శనివారం ఉదయం మరణించడం జరిగింది వారి మరణం చాల బాధాకరమైన విషయం చిన్న రైతు కుటుంభం లో జన్మించి ఎంతో కష్టపడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈనాడు వార్త ఏర్పాటు చేసి పెద్ద ప్రజల గొంతుగా ప్రభుత్వాలు అవైన ప్రజల పక్షాన నిలిచి సినిమాల ద్వారా బుల్లి తెర ద్వారా ఎంతో మంది కళాకారులకు జీవితాన్నిచ్చిన రామోజీరావు చిత్ర పటానికి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ , బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహాకాళి శ్రీనివాస్, పిన్నింటి హనుమండ్లు,వివేక్ రెడ్డి,నామాల శేఖర్, కోరేపు నరేష్,రమేష్, బిజెపి కార్యకర్తలు , నాయకులు పాల్గొనడం జరిగింది.

## అనారోగ్యంతో మృతి చెందిన పోలీస్ జాగిలం రాజా పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్..



**వేములవాడ, జూన్ 08 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లా హెడ్ క్వార్టర్ లో పోలీస్ జాగిలం (లాబ్రడార్ రిట్రీవర్) సంతతికి చెందిన రాజా , వయస్సు 15 సంవత్సరాలు అనారోగ్యంతో శనివారం ఉదయం మరణించినది. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ అధికారులు , పోలీస్ జాగిలం హ్యాండ్లర్ మల్లేశం తో కలసి రాజా పై పుష్పగుచ్ఛాలు వేసి ఘనంగా నివాళులర్పించి రాజా సేవలు మరువలేనివని సంతాపాన్ని వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజా గత 14 సంవత్సరాల నుండి జిల్లాలో విఐపి. వివిఐపిలు సందర్శించినప్పుడు (ఆర్ఓపి) స్నిపర్, బాంబులు, మందు పాత్రలు, గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించి విధులు నిర్వహించేదని కొనియాడారు. 2010 సంవత్సరంలో రాజా తన హ్యాండ్లర్ మల్లేశం తో పాటుగా ఎనిమిది నెలల పాటుపాల్గొన్నారు %××యూ%,మొయినాబాద్ నందు బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించగా జిల్లాలో గత 14 సంవత్సరాలుగా సేవలందించిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్, రాజా హ్యాండ్లర్ మల్లేశం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చందుర్తి మండల్, జూన్ 0)8 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామరావుపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు..

## తీన్మార్ మల్లన్న కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తీన్మార్ మల్లన్న టీం సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (మన వార్తా ప్రతినిధి పాలుగున)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తీన్మార్ మల్లన్న టీం కో కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ ఎన్నిఇబ్బందులు వచ్చినా వెనకడుగు వేయకుండా కేసీఆర్ ప్రభుత్వ నిరంకుశ పాలనుకు బి ఆర్ ఎస్ నాయకులు ఆగడాలను నిలదీసిన ప్రశ్నించేగొంతుక తీన్మార్ మల్లన్న కు ఓటు వేసి గెలిపించిన ఎమ్మెల్సీగా గెలిపించిన పట్టుబద్ధులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో (రాష్ట్ర కమిటీ సభ్యులు రియాజ్ మరియు జిల్లా కమిటి నెంబర్ శ్రావణ్ మరియు చారి రాజు తదితరులు పాల్గొన్నారు)

## గ్రామంలో బడిబాట కార్యక్రమం



**చందుర్తి మండల్, జూన్ 0 8 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వారి ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మకమైన విద్య అందుతుందని అంతేకాకుండా ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా భోజనం, దుస్తులు, పుస్తకాలు, ప్రభుత్వం సమకూరుస్తుందని కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చేరాలన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు బడిబాట కార్యక్రమం గ్రామంలో పిల్లలతో కలిసి నిర్వహించడం జరిగింది పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చదివించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘుపతిరావు, శ్రీనివాస్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు జ్యోతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## సైబర్ నేరగాళ్ళు చేసే మోసాల పట్ల తస్మాత్ జాగ్రత్త..



**వేములవాడ, జూన్ 08 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ కస్టమర్ కేర్ నుండి మాట్లాడుతున్నామని చెప్పి మీ క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని ఓటిపి అడగగా బాధితుడు ఓటిపి షేర్ చేసుకోవడం జరిగింది దాంతో 42,000 రూపాయలు నష్టపోయారు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పీఎం కిసాన్ పేరుతో ఒక ఫైల్ వాట్సాప్ గ్రూపులో రావడం జరిగింది బాధితులు దాన్ని క్లిక్ చేయగానే వారి ఫోన్ హ్యాక్ అవడం జరిగింది తర్వాత కంటిన్యూగా ఓటీపీలు రావడం జరిగింది దాంతో రెండు లక్షల రూపాయలు నష్టపోయారు సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు కొరియర్ సర్వీస్ కోసం గూగుల్ లో సెర్చ్ చేయగా ఒక నెంబర్ నుంచి ఫేక్ కాల్ వచ్చింది వారు ముంబై క్రైమ్ పోలీస్ మాట్లాడుతున్నామని మీ కొరియర్లో ఇల్లీగల్ వసూలు ఉన్నాయని చెప్పి బెదిరించగా వారు నిజమని నమ్మి రెండు లక్షల 25 వేల రూపాయలను పంపించడం జరిగింది.ఆన్లైన్లో కస్టమర్ కేర్ నెంబర్లు సెర్చ్ చేయవద్దని ,ప్రజలు ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100,లకు తక్షణమే కాల్ చేయండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు

## బీఆర్ఎస్ అహంకారానికి చెంపపెట్టు...



**-నాగ సీతారాములు**

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 9 (మనవార్త ప్రతినిధి పాలుగున)** కొత్తగూడెం తెలంగాణ గొంతుకగా మారి ఎన్ని ఇబ్బందులు వచ్చిన వెనుకడుగు వేయకుండా కెసిఆర్ ప్రభుత్వ నిరంకుశ పాలనను, బీఆర్ఎస్ నాయకుల ఆగడాలను నిలదీసిన ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న కు ఓటు వేసి ఆయన్ని ఎమ్మెల్సీగా గెలిపించిన పట్టభద్రులకు, పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి, పొత్తు ధర్మం పాటించి సహకరించిన సిపిఐ, సిపిఎం, టిజెఎస్, టీడీపీ శ్రేణులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న విజయంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉందన్నారు. అందరి సమిష్టి కృషి, సహకారంతోనే మల్లన్నకు ఈ విజయం దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల క్షేత్రస్థాయి ప్రచారంతో పాటుగా మిత్రపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు సైతం మల్లన్న గెలుపు కోసం ఎంతో శ్రమించారని కొనియాడారు. పట్టభద్రుల, నిరుద్యోగుల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా మల్లన్న పనిచేస్తారని చెప్పారు.

## నూతన కూరగాయల మార్కెట్ నిర్మించాలి ...



**-గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి**

**గంభీరావుపేట, జూన్ 08(మన వార్త ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున కూరగాయల మార్కెట్ యార్డు వద్ద గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి మాట్లాడుతూ గంభీరావుపేటలో ఎక్కడా లేనివిధంగా ఇక్కడ డైలీ కూరగాయల మార్కెట్ ఉంటుందని గత పాలకులు ఇక్కడ పాత మార్కెట్ యార్డ్ ను తొలగించి కొత్త మార్కెట్ ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు ఇంతలోనే ఎలక్షన్ రావడంతో ప్రభుత్వ మారడంతో మార్కెట్ యార్డ్ నిర్మాణం నిలిచిపోవడం జరిగింది రైతులు కూరగాయలు పండించి మార్కెట్ యార్డ్ కు తీసుకొని వచ్చి అమ్ముదామంటే ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ నాన ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తక్షణమే నూతన కూరగాయల మార్కెట్ యార్డు నిర్మించాలని, కలెక్టరు, స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ కు మరియు పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కు వినతి పత్రాలు పోస్ట్ ఆఫీస్ ద్వారా పంపించారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి నిర్మాణం చేపట్టాలని కోరారు, అలాగే కూరగాయల అమ్మేవారు బాత్రూం వెళ్దామంటే దుర్గంధ వాసన వస్తుందని కూరగాయలు అమ్మేవారు తెలిపారు, ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి బాత్రూములు శుభ్రం చేయించాలని కోరారు ఈ కార్యక్రమంలోతుమ్మలపల్లి రాజేష్, గుడి కాడి బాలయ్య, అంజయ్య, చంద్రకళ, తో పాటు మార్కెట్లో కూరగాయలు అమ్మే రైతులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోపెట్రోల్ బంక్ ప్రారంభం..




- **-జగ్గయ్యపల్లిలో పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం.**
- **- తీరనున్న వాహనదారుల కష్టాలు.**
- **-కచ్చితంగా నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందుబాటులో.**
- **-ఆయిల్ చెంజ్ కు 50 రూపాయల పెట్రోల్ ఉచిత.**
- **-పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.**

**జమ్మికుంట, జూన్ 08(మన వార్త ప్రతినిధి):** రైతులకు,వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్,డీజిల్ అందించడంలో సొసైటీలు ఉపయోగపడతాయని హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు.జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామములో పెట్రోల్ బంక్ ను ఆయన ప్రారంభించారు.పెట్రోల్ బంక్ తో పాటు ఏటీఎం,ఆయిల్ చేంజ్ 24 గంటల పాటు అందుబాటులోకి తీసుకువచ్చామని,రైతులు వాహనదారుల దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు.అనంతరం సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ 2108 లో డీజిల్ బంక్ గా ఏర్పడ్డ ఈ బంక్ అనతికాలంలోనే నాణ్యమైన డీజిల్ అందించి ప్రజల మన్ననలను పొందిందని,రైతుల,వాహనదారులు,ఈ ప్రాంత ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు పెట్రోల్ బంక్ ను కూడా ప్రారంభించుకున్నామని,దీనికి సంఘం సభ్యులు,ప్రజలు సహకరించారని అన్నారు.సొసైటీ పరిధిలోని గ్రామాప్రజల సహకారం మరువలేనిదని అందరి సహకారంతో ప్రారంభమైన ఈ బంక్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ బంక్ లో ఆయిల్ మార్చుకున్న వాహనదారులకు 50 రూపాయల పెట్రోల్ ఉచితంగా పోయడం జరుగుతదని తెలిపారు. సూర్ అండ్ ప్యూర్ అనే నినాదంతో కచ్చితంగా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ పోయడం జరుగుతుందని తెలిపారు. ఈ బంక్ ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు,సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్,వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,సొసైటీ సీఈఓ రవి,డైరెక్టర్లు,మాజీ సర్పంచులు,సొసైటీ సీ ఈ ఓ రవి,మాజీ సీఈవో ప్రకాష్ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్,వరంగల్ కోపరేటివ్ మోటివేటర్ పొనగంటి రాజయ్య, సెల్స్ మేనేజర్ శరత్ జీ,నాయకులు,రైతులు ,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఓవర్ లోడుతో వెళుతున్న బూడిద లారీలు



**శంకరపట్నం,జూన్08(మనవార్త ప్రతినిధి సంతోష్)** ఉమ్మడి కరీంనగర్ జిల్లా రహదారుల మీదుగా ఓవర్ లోడ్ తో వెళ్తున్న లారీలు కనిపించడం సర్వసాధారణం అయిపోయింది.జగిత్యాల వరంగల్ జాతీయ రహదారి మీదుగా నిత్యం వందలాది బూడిద లారీలు ఓవర్ లోడుతో వెళ్తున్నాయి. సిమెంటు ఇటుకలకు వాడే ఈ బూడిదిని రామగుండం నుండి ఖమ్మంకు నిత్యం రవాణా చేస్తున్నారు. అధిక బరువు ఉన్నా కూడా పెద్ద పెద్ద లారీలలో నిత్యం రవాణా చేస్తున్నారు. అధిక బరువు వల్ల రోడ్ల నాణ్యత సైతం పూర్తిగా దెబ్బతింటుంది. కరీంనగర్ మీదుగా హుజురాబాద్,వరంగల్ రాజీవ్ రహదారి రోడ్డు మార్గాల్లో ప్రయాణిస్తున్న ఈ వాహనాలపై చెక్ పోస్టులు పెడితే కానీ వీటి అక్రమ రవాణాకి అడ్డుకట్ట పడే అవకాశం లేదు.ఇప్పటికైనా ఆర్టీఏ మరియు విజిలెన్స్, మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించి అధికలోడుతో వెళ్తున్న లారీలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ నూతన కమిటీ ఎన్నిక



**శంకరపట్నం,జూన్08(మన వార్త ప్రతినిధి సంతోష్)**

తెలంగాణ రాష్ట్ర అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు జనగాం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల వారిగా నూతన కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ అధ్యక్షులుగా బుర్ర శ్రీనివాస్,ఉపాధ్యాక్షులుగా సతీష్, కార్యదర్శి జంగా కొమురయ్య, కోశాధికారిగా కాట రాజేందర్, జాయింట్ కార్యదర్శి బండి స్వామి, కాసార్ల శ్రీనివాస్, వాలంటీర్,దుస్స సాగర్, సభ్యులుగా శ్రీనివాస్,రమేష్, వేణు,సమ్మిరెడ్డి,రవి,నాగరాజ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దా రామూర్తి, తేలు శ్రీనివాస్,విగ్నేష్,కళ్యాణ్, రాజు,తదితరులు పాల్గొన్నారు

## రామోజీ రావు మృతి.. బీజేపీ నాయకుల నివాళులు



**శంకరపట్నం,జూన్08(మన వార్త ప్రతినిధి సంతోష్)**

రామోజీ గ్రూపుల అధినేత,సినీ పరిశ్రమ దిగ్గజం రామోజీరావు మృతికి బిజెపి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. శంకరపట్నం మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య మాట్లాడుతూ.. పత్రిక రంగం ద్వారా ప్రజలకు సామాజిక న్యాయం చేసేందుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. రామోజీరావు మృతి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసాపు నరేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు జగ్గారెడ్డి, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య,సీనియర్ నాయకులు దొంగల రాములు, గొల్లపల్లి శ్రీనివాస్,శివారెడ్డి, గూళ్ల రాజు, బూర్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ కమిషనర్ టి.రాజేంద్ర కుమార్ తీరు..



**మేడ్చల్ జిల్లా నాగారం జూన్ 8 (మన వార్త ప్రతినిధి అంతోని)**

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి చౌరస్తా నుంచి రాంపల్లి కి వెళ్లే మెయిన్ రోడ్ తిరుపతి ఎలక్ట్రికల్ అండ్ లైటింగ్ స్టోర్ పక్కన స్థానిక నాయకుల అండదండలతో అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నా.నాగారం మున్సిపల్ కమిషనర్ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరు అక్రమాలకు ఆజ్యం పోస్తున్నట్లుగా ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే గత మాసాల నుంచి నాగారం మున్సిపల్ పరిధిలో ఎన్నో అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్ల నిర్మాణాల తీరు చూస్తుంటే.. అడిగింది ఇచ్చుకో.. అనుకూలంగా అక్రమ నిర్మాణాలు చేసుకో అన్నట్లుగా కమిషనర్ తీరు. ఈ అక్రమ షెడ్ల నిర్మాణాల పై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కోరుచున్నాను.

## కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బండ బస్తి లో పర్యటన..



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 8 (మన వార్త ప్రతినిధి: అంతోని)**

మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ సర్కిల్ లో చాలా వర్షం పడడంతో బండ బస్తి లో మురుగునీరు కాలువలు రోడ్లమీద దీపాలు వాటర్ నిర్వాసితులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు కార్పొరేటర్ 134 డివిజన్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. అరుణ్. పద్మారావు. తదితరులు సందర్శించారు. త్వరగా పనులను చేపడతామని హామీ ఇచ్చారు.

## అక్షర యోధుడు రామోజీరావు కు నివాళి..




**–టీడబ్ల్యూజేఎఫ్. నియోజకవర్గ కమిటీ.**

**జమ్మికుంట, జూన్ 08( మన వార్త ప్రతినిధి):**

ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు శనివారం ఉదయం కన్నుమూశారు. ఈ నెల 5న గుండె సంబంధిత సమస్యలతో ఆయన హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివ దేహాన్ని తరలించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామోజీరావు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజే ఎఫ్) హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు. సౌడమల్ల యోహాన్, అయిత. రాధాకృష్ణ, లు నియోజకవర్గం పాత్రికేయుల పక్షాన గణ నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటని కింది స్థాయి నుండి అనేక ఒడిగడుగులు ఎదుర్కొని పత్రికారంగాన్ని, సినీ పరిశ్రమను స్థాపించి పత్రిక రంగంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారని అన్నారు. పత్రికా రంగానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పత్రికా రంగంలో వారు లోని లోటు ఎవరు తీర్చలేనిది అని అన్నారు.

## ఉమెన్ రైట్స్ అన్యాయం,అరాచకాలు ఎక్కడ జరిగిన ప్రశ్నిస్తుంది...

**సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 8 (మన వార్తా ప్రతినిధి: అంతోని)**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎక్కడైతే అన్యాయం అక్రమాలు చెలరేగిపోతాయో అక్కడ హ్యూమన్ రైట్స్ పోరాటం చేస్తుందని బాధితులకు అండగా నిలుస్తుందని బడుగు బలహీన వర్గాల ప్రజలను కాపాడుతూ ముందుకు సాగటమే హుమెన్ రైట్స్ ముఖ్య ఉద్దేశం అని తెలియజేశాడు నేషనల్ అధ్యక్షుడు ఏ.వెంకటస్వామి అన్యాయం జరిగిన ప్రజలకు అండగా నిలుస్తూ వారికి న్యాయం జరిగేలా పోలీసులను కోర్టులను ఆశ్రయించి ప్రభుత్వం అండదండలతో బాధితులకు న్యాయం జరిగేలా ఉమెన్ రైట్స్ పోరాటం చేస్తూ ముందుకు సాగుతూనే ఉంటుందని తెలియజేశారు. అని తెలియజేశాడు అధ్యక్షుడు. కొండమ్మ ను హైదరాబాద్ చీఫ్ ఆర్గనైజర్ గా హ్యూమన్ రైట్స్ లో నియమించడం జరిగింది. విజయ రాణి ని రంగారెడ్డి జిల్లా చీఫ్ ఆర్గనైజర్ హ్యూమన్ వింగ్ గా నియమించడం జరిగింది. ఉమెన్ రైట్స్ నియమించిన నియామక పత్రాలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి ఎక్కడైతే సమస్య ఉంటుంది అక్కడ ఉంటుందని తెలియజేశాడు దేశ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు వెంకటస్వామి హైకోర్టు సీనియర్ న్యాయవాది. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖా ఆధ్వర్యంలో జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

**–రూరల్ ఎస్సై మారుతి**




**చందుర్తి మండల్, జూన్ 08 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**

వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామంలో జిల్లా పోలీస్ శాఖా ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా పోస్టర్ ను రూరల్ ఎస్సై మారుతి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు విలాసాలకు అలవాటైన యువత దృష్టి మళ్లించేందుకు జిల్లా ఎస్పీ ఎన్నో విన్నూత కార్యక్రమాలు చేపడుతున్నారని అందులో భాగంగా జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఈ నెల 13న సిరిసిల్ల పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో సుమారు 60 కి పైగా కంపెనీల సహాయంతో 1000 పైగా ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఇట్టి అవకాశాన్ని వేములవాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల పదవ తరగతి ,ఇంటర్ ,డిగ్రీ, బి.టెక్ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతి యువకులు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు అందిపుచుకోవడానికి సువర్ణావకాశమని తెలిపారు.

## ప్రజల సమస్యలపై అధికారులకు వెంటనే పరిష్కారానికి సూచనలు

**–మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ శివపురి**



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 8 (మన వార్త ప్రతినిధి: అంతోని)**

మల్కాజ్గిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ శివపురి లోని తన కార్యాలయం లో మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు ప్రజలతో సమస్యలపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కారానికి సూచనలు ఇవ్వడం, కొత్త పనుల కోసం విజ్ఞాపన పత్రాలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా కరెంటు తీగల పైన వున్నా చెట్ల కొమ్మలు, వీధి దీపాల నిర్వహణ (టైమర్ ఇష్యూస్ ), కొత్త డ్రైనేజీ పైప్ లకు విజ్ఞప్తి, రేషన్ కార్డుల కొరకు విజ్ఞప్తి, పెన్షన్ ల కొరకు విజ్ఞప్తి,గుర్రపు డెక్క, దోమల నివారణ, నాలా డిసైలటింగ్, స్కూల్ జోన్ లలో స్పీడ్ బ్రేకర్స్ తదితర సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించమని కోరడం జరిగింది.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన..

**వేములవాడ, జూన్ 08 (మన వార్త ప్రతినిధి నందు రావు):**



వేములవాడ పట్టణంలో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ వారిచే ఎస్ ఆర్ ఆర్ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు శనివారం రోజు వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హాస్పిటల్ వారు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఉచిత గుండె శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎత్తు, బరువు, బిపి, ఆర్ బి ఎస్, ఇ సి జి, 2%ఖ వష్ట్రశీ% మరియు డాక్టర్ కన్సల్టేషన్ ఉచితంగా నిర్వహించిన ఎస్ఆర్ఆర్ హాస్పిటల్ యాజమాన్యం ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో దాదాపు 250 నుండి 300 పేషెంట్లు వచ్చి వారి యొక్క ఆరోగ్య సమస్యలను మరియు గుండె సమస్యలను ఉచితంగా పరీక్షలు చేసుకొని గుండె నిపుణుల నుండి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని దానికి తగిన మందులను డాక్టర్ నుండి పొందినారు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా మన పట్టణంలోనే వేములవాడలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఎస్ ఆర్ ఆర్ హాస్పిటల్ డాక్టర్ కి మరియు యాజమాన్యానికి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ బడి- అమ్మ ఒడి..



**జమ్మికుంట, జూన్ 08( మన వార్త ప్రతినిధి):**

బడి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వము విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని జమ్మికుంటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సుధాకర్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కోసం బడీడు పిల్లలకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటి సర్వే చేశారు. ప్రభుత్వం ఉచితంగా రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తుందని మా పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన సైన్స్ ల్యాబ్,డిజిటల్ క్లాసులు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులకు అందుబాటులో గ్రంథాలయ పుస్తకాలు అందుబాటులో ఉంటాయాని,నాణ్యమైన విద్య అందిస్తున్నామని బడీడు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులను మన పాఠశాలలో చేర్పించి వారికి మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన ఉన్నదని తమ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు సంసిద్ధంగా ఉన్నారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీషు,రమేషాచార్య, వెంకటేశ్వర్లు, సారయ్య, భాగ్యలక్ష్మి, రమాకుమారి, రమాదేవి, అవినాష్, ఐలయ్య, సారంగపాణి, రేణుక, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర హాస్టల్ లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ..

**జమ్మికుంట, జూన్ 08( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల సంక్షేమ బాలురవసతి గృహంలో 2024- 2025 విద్యా సంవత్సరం గాను దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వసతి గృహం సంక్షేమ అధికారి ప్రవీణ్ ఒక ప్రకటన తెలిపారు. ఈ విద్యాసంవత్సరానికి ఎస్సీ 44 ,ఎస్టీ 3, బీసీ 8 ,ఓసి ఒకటి ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు కులము ఆదాయం ఆధార్ కార్డు, రేషన్ కార్డు, స్టడి సర్టిఫికెట్ రెండు ఫోటోలు తీసుకొని రావాలని పేర్కొన్నారు.

## సింగరేణి యాజమాన్యం లాభాల వాటా ప్రకటించాలి...




**మంచిర్యాల,జూన్ 8(మన వార్త ప్రతినిధి)**

సింగరేణి యాజమాన్యం 2023 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల వాట వెంటనే ప్రకటించాలని సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ తెలిపారు. శనివారం స్థానిక యూనియన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇంతవరకు యాజమాన్యం లాభాల వాటా ప్రకటించకపోవడం సరైనది కాదు అని తెలిపారు. ప్రతి సంవత్సరం సింగరేణి ఉద్యోగులు నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తూ సమస్త కు వేలకోట్ల లాభాలు సాధిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు ఎంత మేరకు లాభాలు వచ్చాయో ప్రకటించకపోవడం వల్ల కార్మికులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని అన్నారు. ఈ విషయంపై తమ అగ్ర నాయకత్వం త్వరలోనే సింగరేణి సీ అండ్ ఎండి బలరాం ను కలిసి వినచేయనుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి లాభాల వాటాను వెల్లడించి వాటిని చెల్లించే తేదీని కూడా ప్రకటిస్తే బాగుంటుందన్నారు. త్వరలోనే కళాశాలలు పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా వచ్చే డబ్బులు పిల్లల పిజీలకు ఇతర ఆర్థిక అవసరాలకు ఉపయోగపడతాయని తెలిపారు. కార్మికుల సమస్యల సాధన హక్కుల ధ్యేయంగా తాము రా జీలేని పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కంది శ్రీనివాస్ సోమిశెట్టి రాజేష్ బా నయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవర మీద హైప్ పెంచుతున్న లీక్స్



**మన వార్త** ఎప్పుడూ మన గురించి మనమే చెప్పుకోవడం ఏంటండీ . పక్కనోళ్లు చెప్పాలి... లేదా మనతో పని చేసే వాళ్లు చెప్పాలి... అలా చెప్పడమే కదా ట్రెండ్. భారీ భారీ ప్రాజెక్టుల గురించి అలాగే చెబుతున్నారు కదా..అని అంటారా? యస్... ఈ ట్రెండ్ నాడి పట్టుకున్నారు దేవర మేకర్స్. దేవర షూటింగ్ పూర్తి అయిందా? కాలేదా? ఇప్పుడు తారక్ ఫ్యాన్స్ ని ఊరిస్తున్న విషయం ఇది. మా షూటింగ్ పూర్తయిందోచ్ అని బాహాటంగా అనౌన్స్ చేసే అలవాటు కొరటాలకు ఎప్పుడూ లేదు. ఎప్పుడూ మన గురించి మనమే చెప్పుకోవడం ఏంటండీ . పక్కనోళ్లు చెప్పాలి... లేదా మనతో పని చేసే వాళ్లు చెప్పాలి... అలా చెప్పడమే కదా ట్రెండ్. భారీ భారీ ప్రాజెక్టుల గురించి అలాగే చెబుతున్నారు కదా.. అని అంటారా? యస్... ఈ ట్రెండ్ నాడి పట్టుకున్నారు దేవర మేకర్స్. దేవర షూటింగ్ పూర్తి అయిందా? కాలేదా? ఇప్పుడు తారక్ ఫ్యాన్స్ ని ఊరిస్తున్న విషయం ఇది. మా షూటింగ్ పూర్తయిందోచ్ అని బాహాటంగా అనౌన్స్ చేసే అలవాటు కొరటాలకు ఎప్పుడూ లేదు. అందులోనూ ఇప్పుడు నార్త్, సౌత్ మధ్య ట్రిప్పుల్లో ఉన్నారు తారక్. సో టాకీ, సాంగ్స్, ప్యాచ్ వర్క్... ఇలా ఏదైనా మిగిలే ఉంటుందనే మాటే వినిపిస్తోంది. అక్టోబర్ 10న రిలీజ్ అని స్ట్రాంగ్‌గా ఫిక్సయ్యారు కాబట్టి షూటింగ్ గురించి ఫికర్ చేయాల్సిన అవసరం లేదు. అయిన పార్టుకు అయినట్టు పోస్ట్ ప్రొడక్షన్ కూడా పూర్తి చేస్తున్నారు. ఎటొచ్చీ ఎలా వస్తోందన్నదే ఇంట్రస్టింగ్ ఫ్యాక్ట్. ఈ విషయం గురించి ఆలోచించేవారికోసమే ఆర్టిస్ట్ అజయ్ ఓ విషయాన్ని లీక్ చేశారు. దేవర కథ, స్క్రీన్‌ప్లే ఎవరూ ఊహించనంతగా ఉంటుందన్నది అజయ్ చెబుతున్న మాట.

# హార్దిక్ షాకింగ్ కామెంట్స్?



**మన వార్త** జూన్ రెండవ తేదీ నుంచి ప్రపంచ కప్ టోర్నీ ప్రారంభమైంది. కానీ వరల్డ్ క్రికెట్ ప్రేక్షకులు అందరూ ఎదురు చూసే మ్యాచ్ మాత్రం రేపు జరగబోతుంది. ఇంతకీ ఆ మ్యాచ్ ఏంటో మీకు ఇప్పటికే అర్థమై ఉంటుంది.అదే వరల్డ్ క్రికెట్లో చిరకాల ప్రత్యర్థులుగా కొనసాగుతున్న పాకిస్థాన్, ఇండియా మ్యాచ్. ఈ రెండు జట్ల మధ్య ఎప్పుడు మ్యాచ్ జరిగిన కూడా అది వరల్డ్ క్రికెట్లో హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటుంది. సాదరణంగా అయితే ఏదైనా మ్యాచ్ జరిగితే.. ఆ రెండు దేశాలకు సంబంధించిన అభిమానులు మాత్రమే మ్యాచ్ చూడటం చేస్తూ ఉంటారు. కానీ ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ జరిగితే క్రికెట్ ప్రపంచం మొత్తం పనులన్నీ పక్కన పెట్టేసి మ్యాచ్ చూసేస్తూ ఉంటుంది.ఎందుకంటే అంతర్జాతీయ క్రికెట్లో ఈ రెండు టీమ్స్ చిరకాల ప్రత్యర్థులుగా కొనసాగుతున్నాయ్. అదే సమయంలో పాకిస్తాన్, ఇండియా మధ్య అటు క్రికెట్ సంబంధాలపై నిషేధం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ కేవలం ఐసీసీ టోర్నీలో మాత్రమే చూసేందుకు అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే అన్ని జట్ల లాగా ద్వైపాక్షిక సిరీస్ లు జరగవు. కాబట్టి ఎప్పుడో ఓసారి జరిగే ఈ దాయాదుల పోరును మిస్ చేసుకోవడానికి ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులు అస్సలు ఇష్టపడరు. అయితే టి20 వరల్డ్ కప్ 2024లో భాగంగా జూన్ 9వ తేదీన పాకిస్తాన్ఇండియా మ్యాచ్ జరగబోతుంది అన్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ ఉత్కంఠ ఎలా ఉండబోతుందో అనే విషయంపైనే అందరూ చర్చించుకుంటున్నారు. అయితే ఇదే విషయం గురించి అటు టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా స్పందించాడు. వరల్డ్ కప్ లో పాకిస్తాన్ తో జరగబోయే మ్యాచ్ తనకు మరింత స్పెషల్ గా ఉంటుంది అంటూ హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఇది పోరాటం కాదు చరిత్ర అవుతుంది అంటూ హార్దిక్ చేసిన కామెంట్స్ కాస్త వైరల్ గా మారిపోయాయి. పాకిస్తాన్తో పోరు ఎప్పుడూ భావోద్వేగంతో ఉంటుంది. ఆనందం బాధ ఆందోళన కేవలం ఆటగాళ్లు మాత్రమే కాదు అభిమానులు కూడా అనుభవిస్తారు. పాకిస్తాన్తో మ్యాచ్లో తప్పకుండా గెలుస్తాము అనే నమ్మకం ఉంది అంటూ హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు.

# వెంకీ దారిలోనే సీనియర్ హీరోలంతా..



**మన వార్త** వెంకటేష్ పూర్తిగా సేఫ్ గేమ్ ఆడుతున్నారు. ఆయన గేమ్ చూసాక.. ఇదేదో బాగుందే అంటూ మిగిలిన సీనియర్ హీరోల మనసు కూడా అటువైపు వెళ్తుంది. లు చేసినా థియేటర్స్‌కు ఆడియన్స్ వస్తారా రారా అనే డౌట్ ఉన్న ఈ సమయంలో..తెలివైన నిర్ణయం తీసుకున్నారు వెంకటేష్. మరి ఆయనేం చేస్తున్నారు..? ఇంతకీ వెంకీ ఆడుతున్న సేఫ్ గేమ్ ఏంటి..?సంక్రాంతికి వచ్చిన సైంధవ్ తర్వాత వెంకటేష్ నుంచి ఎలాంటి సౌండింగ్ లేదు.. నెక్ట్స్ ప్రాజెక్ట్ అనిల్ రావిపూడితో లాక్ అయినా దానిపై ఎలాంటి అప్‌డేట్ లేదు. కానీ సందడి లేకుండా మరో సంవత్సరానికి సరిపడా ప్రాజెక్ట్స్ సెట్ చేసుకున్నారు వెంకీ. అందులో అనిల్ తో పాటు రానా నాయుడు వెబ్ సిరీస్ కూడా ఉంది. వెంకటేష్ ప్రస్తుతం సేఫ్ గేమ్ ఆడుతున్నారు. థియేటర్స్‌కు ఆడియన్స్ రాని ఈ నేపథ్యంలో తెలివైన నిర్ణయం తీసుకుంటున్నారు. లు చేయట్లేదని ఎవరూ అనకుండా.. నచ్చిన దర్శకులతో అప్పుడప్పుడూ పని చేస్తున్నారు. ఈ క్రమంలోనే తనకు ఎఫ్ 2, ఎఫ్ 3 లాంటి లిచ్చిన అనిల్ రావిపూడితో సంక్రాంతికి వస్తున్నాం అనే చేస్తున్నారు. దీని షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. కూడా వచ్చే ఏడాది సంక్రాంతికి రానుంది. ఈ లెక్కన సంక్రాంతి కంటే ముందే రానా నాయుడు సీజన్ 2 వెబ్ సిరీస్.. సంక్రాంతికి అనిల్ రావిపూడితో .. సంక్రాంతి తర్వాత రానా నాయుడు సీజన్ 3తో ప్రేక్షకులకు ట్రీట్ ఇవ్వనున్నారు వెంకీ మామ.

# సీతారామం డైరెక్టర్‌తో శ్రీలీల..



**మన వార్త** గుంటూరు కారం తర్వాత సైలెంట్ అయిపోయింది హీరోయిన్ శ్రీలీల. బ్యాక్ టూ బ్యాక్ లతో టాలీవుడ్ ఇండస్ట్రీలో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు ఒక్క కూడా అనౌన్స్ చేయడం లేదు.కానీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా శ్రీలీల షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. అందులో సీతారామం డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో ఈ బ్యూటీ నటించినట్లుగా తెలుస్తోంది. గుంటూరు కారం తర్వాత సైలెంట్ అయిపోయింది హీరోయిన్ శ్రీలీల. బ్యాక్ టూ బ్యాక్ లతో టాలీవుడ్ ఇండస్ట్రీలో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు ఒక్క కూడా అనౌన్స్ చేయడం లేదు.సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా శ్రీలీల షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. అందులో సీతారామం డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో ఈ బ్యూటీ నటించినట్లుగా తెలుస్తోంది. అందులో శ్రీలాల ఓ పల్లెటూరి అమ్మాయిలా.. పాత ల్లో హీరోయిన్ లా తయారై కనిపిస్తుంది. ఆ ఫోటోలను షేర్ చేస్తూ.. రెట్రో షేడ్స్ ను హత్తుకున్నాను. ఒక నటిగా డిఫరెంట్ లుక్స్ ట్రై చేయడం ఆనందంగా ఉంటుంది. ఈ లుక్స్ లో నేను చాలా కొత్తగా కనిపించాను. ఇది ఒక యాడ్ షూటింగ్ కోసం మాత్రమే. హను రాఘవపూడి గారికి నన్ను ఇలా చూపించినందుకు థాంక్యూ అంటూ రాసుకొచ్చింది. దీంతో శ్రీలీల రెట్రో ఫోటోస్ వైరలవుతున్నాయి. మరి ఆ యాడ్ ఏంటో మాత్రం తెలియాల్సి ఉంది. ధమాకా తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన శ్రీలీలకు వరుస ఆఫర్స్ వచ్చాయి.

# అద్భుతమైన 8 వసంతాలు



**మన వార్త** అద్భుతమైన 8 వసంతాలుమైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్-రిచ్ మూవీలను రూపొందిస్తోంది. గోవా, ఖాట్మండు మోఫిల్మ్ ఫెస్టివల్స్‌లో రెండుసార్లు ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రం 'మను'. ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయమైన ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బేస్డ్‌గా '8 వసంతాలు' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మ్యాడ్' ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ హీరోయన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో ఆమె పాత్రను శుద్ధి అయోధ్యగా పరిచయం చేశారు మేకర్స్. చెమ్మగిల్లిన కళ్లతో కదులుతున్న కవితలా, నవ్వుతూ కనిపించారు. కళ్లకు మాస్కరా, చెవిపోగులు, నోస్ రింగ్ ఆమెను మరింత ఆకర్షణీయంగా కనిపించేలా చేశాయి. ఆమె సెన్సిబుల్ డాటర్, మంచి స్నేహితురాలు, అన్ కండీషనల్ లవర్, ఇంటెన్స్ మార్షల్ ఆర్ట్స్ స్టూడెంట్, ఇన్స్పైరింగ్ రైటర్, గ్రేస్ ఫుల్ హ్యూమన్ బీయింగ్. శుద్ధి అయోధ్య 19 ఏళ్ల నుండి 27 ఏళ్ల యువతి వరకు 8 సంవత్సరాల వ్యవధిలో విభిన్నమైన వ్యక్తులు, భావోద్వేగాలు, ప్రదేశాలను ఎక్స్‌ప్లోర్ చేయడంలో 8 వసంతాల ట్రాన్స్‌ఫర్మేషన్ జర్నీని ప్రజెంట్ చేస్తోంది. ఆమె వ్యక్తిత్వం ఆమె పేరు శుద్ధిని ప్రతిబింబిస్తుంది. ఆమె జీవితంలోని ప్రతి అంశంలో 'స్వచ్ఛత'గా ఉంటుంది. ఆమె మాటలు, ఆలోచనలు, పనులు, దయ డిగ్నిటీని ప్రజెంట్ చేస్తాయి. 'షీ ఈజ్ ఏ పోయెట్రీ ఇన్ ఎమోషన్' అంటూ ఆకట్టుకునే కోట్స్‌తో పాటు పోస్టర్‌లతో దర్శకుడు తన పొయిటిక్ సైడ్‌ని చూపించారు. టైటిల్ పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తూ అనంతిక ఫస్ట్-లుక్ పోస్టర్ 8 వసంతాల వరల్డ్ చూడాలని కోరుకునేలా చేస్తుంది. నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విశ్వనాథ్ రెడ్డి డీవోపీ కాగా, నరేష్ కుమారన్ సంగీతం అందిస్తున్నారు. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైనర్‌గా, శశాంక్ మాలి ఎడిటర్‌గా, బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు.

# కెనడా సంచలనం

## బ్యాటింగ్‌లో మెరిసిన కిర్టన్, మొవ్వ



**మన వార్త** ఐసిసి టి20 ప్రపంచ కప్‌లో కెనడా సంచలనం సృష్టించింది. టి20 ప్రపంచకప్‌కు అర్హత సాధించడమే గొప్ప అనుకుంటే.. ప్రధాన టోర్నీలో ఏకంగా ఐర్లాండ్‌ను ఓడించింది. నసావు కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐర్లాండ్‌తో శుక్రవారం జరిగిన గ్రూప్-ఎ లీగ్ మ్యాచ్‌లో కెనడా జట్టు 12 పరుగుల తేడాతో ఐర్లాండ్‌ను చిత్తుచేసింది. లో స్కోరింగ్ గేమ్‌లో తొలుత ఐర్లాండ్ బౌలర్ల ధాటికి టాపార్డర్ విఫలమైనా.. నికోలస్ కిర్టన్(49), వికెట్ కీపర్ శ్రేయాస్ మొవ్వ(37)లు ఉతికేశారు. ఐర్లాండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించారు. దీంతో కెనడా 7 వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. ఐర్లాండ్ బౌలర్లలో మెక్‌కార్తీ, యంగ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. కెనడా ఓపెనర్లు నవ్‌నీత్ ధలివల్(6), అరోన్ జాన్సన్(14)లు స్వల్ప స్కోర్‌కే ఔటయ్యారు. యంగ్, డెలానీ విజంభణతో పర్గాత్ సింగ్(18), దిల్‌ప్రీత్ బజ్వా(7)లు డగౌట్ చేరారు. పది ఓవర్లలోపే 53 పరుగులకే వికెట్లు పడిన జట్టును శ్రేయాస్ మొవ్వ(37), నికోలస్ కిర్‌స్టన్(49)లు ఆదుకున్నారు. చకచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోర్ బోర్డును కదిలించారు. కాస్త కుదురుకున్నాక ఇద్దరూ బౌండరీలతో చెలరేగారు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 75 జత చేయడంతో కెనడా పోరాడగలిగే స్కోర్ చేసింది. అనంతరం కెనడా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. టాపార్డర్ బ్యాటర్లు విఫలమవ్వడంతో ఆ జట్టు 59పరుగులకే 6వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత డోక్రెల్(30నాటౌట్), అడైర్(34) రాణించినా.. మ్యాచ్‌ను గెలిపించలేకపోయారు. దీంతో ఐర్లాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 7వికెట్లు కోల్పోయి 125పరుగులే చేసింది. కెనడా బౌలర్లు జోర్డాన్, హైగర్‌కు రెండేసి, జూనార్డ్, సాద్ బిన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నికోలస్ కిర్టన్‌కు లభించింది.